RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 158 గురువారం 26-

# ముంచుకొస్తున్న జూలై..

న్యూ బాబా వంగా చెప్పింది జరుగుతుందని.. జపాన్‌కు చెందిన మాంగా కళాకారిణి రియో టాట్సుకి 2025 జూలై 5న భారీ విపత్తు సంభవిస్తుందని అంచనా వేసింది. నగరాలు మునిగిపోవడం, సునామీ వంటివి ఆమె అంచనాలలో ఉన్నాయి. ఈ అంచనాల వల్ల జపాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రశాంతంగా ఉండమని కోరినప్పటికీ, పర్యాటక రంగం తీవ్రంగా దెబ్బతింది.

%=ఎశీఋ్ంబనిఱ%: ముంచుకొస్తున్న జూలై.. భయంతో వణికిపోతున్న జపాన్ ప్రజలు! న్యూ బాబా వంగా చెప్పింది జరుగుతుందని..జపాన్‌ను ఓ భారీ విపత్తు ముంచెత్తనుందని జపాన్‌కు చెందిన మాంగా కళాకారిణి, న్యూ బాబా వంగా అని పేరొందిన రియో టాట్సుకి అంచనా వేసింది. అది కూడా డేట్‌తో సహా విపత్తు గురించి చెప్పింది. జూలై 5, 2025న జపాన్‌ను ముంచెత్తే భారీ విపత్తు గురించి ఈ కార్టూన్ క్యారెక్టర్ అంచనా వేయడంతో ప్రస్తుతం జపాన్‌లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 5వ తేదీ దగ్గరికి వస్తుండటంతో ఏం జరగబోతుందో అని ప్రజలంతా భయపడుతున్నారు. ఓ కార్టూన్ క్యారెక్టర్ అంచనా వేస్తే ఇంత భయపడాలా అంటూ.. గతంలో ఆ క్యారెక్టర్ చెప్పిన చాలా విషయాలు జరిగాయి. అందుకే అక్కడి వారు రియోటాట్సుకి అంచనాలను బలంగా నమ్ముతారు.

**జూలై 5న ఏం జరగబోతోంది?**

"ది ఫ్యూచర్ ఐ సా" పుస్తకం ప్రకారం.. జూలై 5, 2025న జపాన్‌లో ఒక విపత్తు సంభవిస్తుందని, దాని ఫలితంగా నగరాలు సముద్రంలో మునిగిపోతాయని రియో టాట్సుకి అంచనా వేసింది. నీటి అడుగున పేలుడు లేదా అగ్నిపర్వత విస్ఫోటనం గురించి ఈ అంచనా సూచిస్తుంది. ఆమె దృష్టిలో మరిగే సముద్రాలు, భారీ బుడగలు, 2011 టోహోకు భూకంపం కంటే శక్తివంతమైన అలలు ఉన్నాయి. ఇది దక్షిణ జపాన్, సమీప ప్రాంతాలను తాకే మెగా-సునామీ వచ్చే అవకాశం ఉందని సూచిస్తుంది.ఆమె భయంకరమైన అంచనా పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపించింది. జూన్ చివరి నుండి జూలై ప్రారంభం వరకు హాంకాంగ్ నుండి జపాన్‌కు విమాన బుకింగ్‌లు 83 శాతం తగ్గాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రజలు భయపడుతున్నారు, జపాన్‌కు ప్రయాణాలు ప్లాన్ చేసుకున్న చాలా మంది ఇప్పుడు రద్దు చేసుకుంటున్నారు, రియో చెప్పినట్లు జరగకపోయినా భయంకరమైనది ఏదైనా జరగవచ్చు అనే భయంతో ప్రజలు జపాన్‌లో పర్యటించేందుకు భయపడుతున్నారు. ట్రావెల్ ఏజెన్సీలు, విమానయాన సంస్థలపై కూడా దీని ప్రభావం పడింది. కొంతమంది ప్రయాణికులు సంభావ్య విపత్తు ఒత్తిడి చాలా ఎక్కువగా ఉందని, వారు రిస్క్ తీసుకోవడం కంటే సురక్షితంగా ఉండటానికి ఇష్టపడతారని అంటున్నారు.

**జపాన్ అధికారులు ఏమంటున్నారు?**

జపాన్ అధికారులు ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నివేదికల ప్రకారం.. మియాగి గవర్నర్ యోషిహిరో మురై పౌరులు, ప్రయాణికులు భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. విపత్తుపై అధికారిక హెచ్చరిక లేదని, కేవలం పుకార్ల ఆధారంగా ప్రయాణ ప్రణాళికలను రద్దు చేసుకోవద్దని ఆయన కోరారు. పర్యాటక పరిశ్రమ పెద్దగా నష్టపోకూడదని, జూలై ఎటువంటి సంఘటనలు లేకుండా గడిచిపోతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.


**రియో టాట్సుకి గత అంచనాలు**




రియో టాట్సుకి అంచనాలు వేయడం కొత్త కాదు. ఆమె ఇంతకుముందు వేసిన అంచనాలను ఒకసారి పరిశీలిస్తే.. 2011 టోక్యో భూకంపం, ప్రిన్సెస్ డయానా, ఫ్రెడ్డీ మెర్క్యురీ మరణాలు, కోవిడ్-19 మహమ్మారి వంటివి రియో ముందే అంచనా వేసింది. 2030లో కొత్త వైరస్ వేరియంట్ కనిపించే అవకాశం ఉందని కూడా ఆమె హెచ్చరించింది. ఇది మరింత ప్రమాదకరమైనది కావచ్చు అని ఆమె చెప్పింది.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీలపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను అమరావతి క్వాంటం వ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించనుంది. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. దీనికి సన్నాహకంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని పూర్తిస్థాయిలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా క్వాంటం కంప్యూటింగ్, సంబంధిత టెక్నాలజీలలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ జాతీయ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశం.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీలపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను అమరావతి క్వాంటం వ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించనుంది. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. దీనికి సన్నాహకంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది.2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని పూర్తిస్థాయిలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా క్వాంటం కంప్యూటింగ్, సంబంధిత టెక్నాలజీలలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ జాతీయ వర్క్‌షాప్ ముఖ్య

మిగతా 2లో


- ప్రపంచ సాంకేతిక పటంలో ఏపీకి కీలక స్థానం!
- అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు
- జూన్ 30న విజయవాడలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో జాతీయ వర్క్‌షాప్
- 2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ఏర్పాటు లక్ష్యం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యం
- దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకు ఐబీఎం సన్నాహాలు



# రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ జరిగింది.ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. '

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..




## మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి: మంత్రి లోకేశ్




## భారత్‌తో చర్చలకు సిద్ధం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం26 జూన్ 2025

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

ఉద్దేశం. ఒక రోజు పాటు జరిగే ఈ సదస్సులో క్వాంటం హార్డ్‌వేర్‌తో పాటు ఇతర కీలక అంశాలపై నిపుణులతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఉంటాయి.ఐబీఎం, టీసీఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి ఆయోగ్ అధికారులు, వివిధ ఐఐటీల ప్రొఫెసర్లు, నిపుణులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ప్లీనరీ సెషన్లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం వ్యాలీ ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించి, "అమరావతి డిక్లరేషన్"ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో పాటు క్వాంటం స్టార్టప్, క్వాంటం డిక్లరేషన్ పుస్తకాన్ని కూడా సీఎం ఆవిష్కరిస్తారు.రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రఖ్యాత సంస్థలైన ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీలు అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా, ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో నెలకొల్పనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇక్కడ ఇన్స్టాల్ చేయనుంది. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ సమకూర్చనుంది. టీసీఎస్ సంస్థ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్‌ను అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి రంగాలతో పాటు అనేక ఇతర రంగాలకు ఈ క్వాంటం వ్యాలీ సేవలందించనుంది.ఈ ప్రాజెక్టుపై ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, "అమరావతిలో 2026 జనవరి నాటికి భారతదేశపు మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, అగ్రిటెక్, మెడ్‌టెక్ సంస్థలు ఈ వ్యాలీ సేవలను వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది ఇక్కడ పనిచేసే అవకాశం ఉంది. స్టార్టప్‌లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఏపీ యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్య శిక్షణ కూడా అందిస్తాం. క్వాంటం టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది కేవలం అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే ఈ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ ఉత్పాదకతను పెంచి తద్వారా సంపద, సమృద్ధిని సాధించేందుకు దోహదపడుతుంది" అని తెలిపారు.క్వాంటం టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. సమీప భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ఊహించని వేగంతో జనజీవితంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు."క్వాంటం కంప్యూటింగ్ అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు అత్యంత సురక్షితమైన క్వాంటం క్రిప్టోగ్రఫీ వైపు మళ్లుతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య వంటి అనేక రంగాల్లో క్వాంటం వినియోగం పెరుగుతోంది. నెలలు, సంవత్సరాలు పట్టే పరిశోధనా సమయం క్వాంటం టెక్నాలజీతో నిమిషాలు, గంటల్లోకి తగ్గిపోతుంది. రాష్ట్రంలోని యువత ఐటీ రంగంలో నిష్ణాతులు కాబట్టి, ఈ విప్లవాన్ని అందిపుచ్చుకుని నాయకత్వం వహించగల సత్తా ఏపీకి ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏపీ కీలక స్థానానికి చేరుతుంది. క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై దేశమంతా ఇప్పుడు ఏపీ వైపు, అమరావతి వైపు చూస్తోంది" అని ప్రద్యుమ్న వివరించారు.

విజయవాడలో జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న క్వాంటం టెక్ నిపుణులు ఈ టెక్నాలజీ విద్య, వైద్యం, రక్షణ, ఫార్మా, ఉత్పాదక రంగాలకు అపార ప్రయోజనాలను చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. టీసీఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్‌పై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ఔషధాల ఆవిష్కరణ, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ వంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఉపయోగించవచ్చని ఆయన సూచించారు. స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఇది విస్తృత సేవలు అందిస్తోందని, నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతోందని, ఇది దేశానికి ఒక దిక్సూచిగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు.ఐబీఎం డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వినియోగం, పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ తరుణంలో అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటు కీలక పరిణామమని అన్నారు. 2029 నాటికి "స్టార్లింగ్" అనే భారీస్థాయి క్వాంటం కంప్యూటింగ్ సిస్టమ్‌ను ఐబీఎం రూపొందిస్తోందని, దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఎల్టీఐ మైండ్‌ట్రీ లీడ్ విజయరావు మాట్లాడుతూ లాజిస్టిక్స్, సప్లై చైన్, మాన్యుఫాక్చరింగ్, హెల్త్‌కేర్, రోబోటిక్స్ వంటి రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. రిస్క్ అనాలిసిస్, క్లైమేట్ చేంజ్, క్రిప్టోగ్రఫీ ఆప్టిమైజేషన్ వంటి అంశాలకు ఈ టెక్నాలజీ విస్తరిస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ సెంటర్‌లో ఐబీఎం, టీసీఎస్ సంస్థలతో కలిసి ఎల్టీఐ మైండ్‌ట్రీ కూడా భాగస్వామ్యం వహిస్తుందని ఆయన వెల్లడించారు.భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, అటువంటి నియంతృత్వ పోకడలు, అహంకారం ప్రజాస్వామ్యంలో ఎప్పటికీ చెల్లవని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి రాజ్యాంగ మూల సిద్ధాంతాలను ఎవరూ విస్మరించరాదని ఆయన హితవు పలికారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి (జూన్ 25) 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 1975 జూన్ 25వ తేదీ భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని, దేశ చరిత్రలోనే అదొక చీకటి దినమని అభివర్ణించారు. "అది భారత రాజ్యాంగాన్ని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసిన రోజు. ఏకంగా 21 నెలల పాటు దేశమంతటా అత్యవసర పరిస్థితి విధించారు. ఇది తప్పు అని ప్రశ్నించిన వారిని జైళ్లలో పెట్టారు, సామాన్యులను హింసించారు, న్యాయ వ్యవస్థలను కబళించారు. ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు" అని చంద్రబాబు ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు.1975 జూన్ 12న అలహాబాద్ కోర్టు ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చినా, సుప్రీంకోర్టు ఆపద్ధర్మ ప్రభుత్వంగా కొనసాగి ప్రజల వద్దకు వెళ్లవచ్చని సూచించినా నాటి పాలకులు వినకుండా, అహంభావంతో ఎమర్జెన్సీ విధించారని తెలిపారు. జయప్రకాష్ నారాయణ, వాజ్‌పేయి, అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి జాతీయ నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన అనేక మందిని నిర్బంధించారని, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారని అన్నారు. 1984 ఆగస్టులో ఎన్టీఆర్ అమెరికా వెళ్లినప్పుడు, మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేశారని, అయితే ఎన్టీఆర్ ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోరాడి 30 రోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించడం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు కొనియాడారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల పాలన కూడా నియంతృత్వానికి నిదర్శనమని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. "పాలన ఎలా ఉండకూడదో చెప్పడానికి ఎమర్జెన్సీ ఒక కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత ఐదేళ్ల పాలన మరో కేస్ స్టడీ" అని ఆయన వ్యాఖ్యానించారు. తాను కూడా ఆ పాలనలో బాధితుడినేనని, తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తాను ఇంతటి దారుణమైన పాలనను ఎన్నడూ చూడలేదని అన్నారు. అన్యాయాలు, అక్రమాలు, అవినీతితో చెలరేగిపోయారని, ప్రశ్నించిన వారి గొంతు నొక్కేశారని ఆరోపించారు. మోసాలు, దాడులు, అక్రమ కేసులు, రౌడీయిజం, ఆస్తులు రాయించుకోవడం వంటి అనేక అరాచకాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, పిచ్చివాడిగా ముద్రవేసి ఆయన మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం 78 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందని చంద్రబాబు అన్నారు. మంచి చెడులను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాలకు మంచిని అందించాల్సిన బాధ్యత ప్రజా జీవితంలో ఉన్న తమపై ఉందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల కోసం పనిచేస్తూ గోరా మరణించారని డాక్టర్ సమరం చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు మంచి చెడులను తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మాట్లాడుతూ, "బీజేపీ, జనసేనలతో కలిసి ముందుకెళుతున్నాం. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం వైపు నడిపిస్తామని చెప్పి ఒక్క ఏడాదిలోనే సుపరిపాలన దిశగా తొలి అడుగు వేశాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారని ప్రశంసించారు. తనను అభిమానించిన తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ తరం వారికి ఎమర్జెన్సీ గురించి పెద్దగా తెలియకపోవచ్చని, వారంతా చరిత్రను చదువుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్‌ను, మన రాష్ట్రంలో స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి: మంత్రి లోకేశ్

జూలై 2 నుంచి 'సుపరిపాలనలో–తొలి అడుగు' ఇంటింటి ప్రచారం
వైసీపీ నేతలు ఇంకా అహంకారంతోనే ఉన్నారని విమర్శ

రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ గెలిచినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం ఖాయమైందని ఆయన అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్రపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఆయన పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ధైర్యంగా నిలబడ్డారని లోకేశ్ ప్రశంసించారు. అదేవిధంగా, మచిలీపట్నంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపునూ అందుకుని, కార్యక్రమాలను విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, ముందుగా కార్యకర్తలతో సమావేశం కావడానికే ప్రాధాన్యత ఇచ్చానని, ఇకపై నాయకులందరూ నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతో సమావేశం కావాలని సూచించారు.ఈ రోజు తాను మచిలీపట్నం వస్తుంటే దారిపొడవునా పోలీసులు పహారా కాస్తున్నారని, గతంలో మనపై అక్రమ కేసులు బనాయించిన వారే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని లోకేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడిది సాధారణమైన మొండి ధైర్యం కాదని, 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన ఆయన్నే, 2014–19 మధ్య ఆయన కట్టించిన బ్లాక్‌లోనే అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. జైలు నుంచి చంద్రబాబు పులిలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్నప్పుడు అందరూ గౌరవిస్తారని, అయితే పార్టీ నాయకులు కష్టకాలాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీ కోసం కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్య వంటి వారి త్యాగాలే మనకు ఆదర్శమని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడాను. పార్టీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు.దేశంలో ఏ పార్టీకీ సాధ్యంకాని విధంగా 94 శాతం సీట్లను కూటమి కైవసం చేసుకుందని లోకేశ్ తెలిపారు. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని, పెద్దఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతిని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలను గౌరవించాలనేది టీడీపీ నినాదమని, అది మన ఇంట్లోనే మొదలుకావాలని సూచించారు. 50 శాతం పనులు మగవారు, 50 శాతం పనులు ఆడవారు చేయాలనే అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చామన్నారు.జులై 5న జరిగే మెగా పేరెంట్స్–టీచర్ మీటింగ్‌లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల ఖాతాల్లో జమచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పింఛను రూ.4 వేలు, దివ్యాంగుల పింఛను రూ.6 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛను అందిస్తున్నామని వివరించారు.కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జులై 2 నుంచి 'సుపరిపాలనలో–తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తీసుకెళ్లాలని లోకేష్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగానే మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఇప్పటికీ ప్రజలను, కార్యకర్తలను కలవడం లేదని లోకేశ్ విమర్శించారు. "రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్‌రూమ్‌లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం," అని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అహంకారానికి పోకుండా, సౌమ్యంగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. "ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని ఉద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేశ్ తెలిపారు. ఏపీకి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించి, మోదీకి కానుకగా అందించామని గుర్తుచేశారు. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, కూటమిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ అనేవి జోడెద్దుల బండి వంటివని, రెండింటినీ సమన్వయంతో నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.

# మేఘాలయ తరహా మర్డర్..!

మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్టాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి?
మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్టాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు.బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల



ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు.
ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

## రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ

'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు.తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్.. తీర్పు వెల్లడించిన హైకోర్టు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు బుధవారం తుది తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. గత ఏడాది ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసినా ఎన్నికలు జరపడం లేదని నల్గొండ, నిర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాకు చెందిన ఆరుగురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

ఈ పిటిషన్లపై హైకోర్టులో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు పిటిషనర్ల వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ వర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రకటించడానికి 30 రోజుల గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. 30 రోజుల్లో తన బాధ్యతలను నెరవేర్చి రాష్ట్ర ఎన్నికల సంఘానికి తమ సమ్మతి తెలియజేస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నెరవేర్చాక 60 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. అందరి వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు.. రాజకీయవర్గాల్లో ఉత్కంఠకు తెరదించుతూ.. ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు జరపాలని ఆదేశిస్తూ తీర్పు వెల్లడించింది.

## రైతులను మోసం చేసిన రేవంత్: హరీశ్‌రావు



%రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి తక్షణం వారికి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా, రాయకోడ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ మాజీ ఎంఎల్ఏ క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు సమక్షంలో బి ఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని అన్నారు.– పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అబద్ధాల్లో సిఎంతో పోటీపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ 18 నెలల్లో చేసిందేమీ లేదని అన్నారు. కెసిఆర్ కిట్టు , బతుకమ్మ చీరలు, పంచాయతీల్లో ట్రాక్టర్లకు డీజిల్‌కు డబ్బులు నిలిపివేశారని అన్నారు.పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టారన్నారు. రేవంత్ రెడ్డి 15,000 రైతుబంధు ఇస్తానని చెప్పి 12,000 ఇచ్చినందుకు ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు చిల్లర ఉపన్యాసాలు ప్రజలు నమ్మరన్నారు. ఓడిపోతామన్న భయంతోనే లోకల్ బాడీ ఎన్నికలు పెట్టడం లేదన్నారు. బనకచర్ల గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. 50% రుణమాఫీ కూడా పూర్తి చేయలేదని, రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ ఎగ్గొట్టారని, కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారన్నారు. కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని, అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉంటే మరో 20 ఏళ్ల దాకా ఆ పార్టీ అధికారంలోకి రాదన్నారు. సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు గెలిచి అందరం కలసి ఐక్యతతో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, కడవెరుగు రాజనర్సు, గుండు భూపేష్, పాల సాయిరాం, జాప శ్రీకాంత్ రెడ్డి, లక్కర్సు ప్రభాకర్ వర్మ, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌తో చర్చలకు సిద్ధం: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది.
పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.
గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది.
పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

## గాజాలో సాయుధ వాహనం పేలి ఏడుగురు ఇజ్రాయెల్ సైనికుల మృతి

దక్షిణ గాజా నగరం ఖాన్‌యూనిస్‌లో సైనికుల సాయుధ వాహనాన్ని పేల్చివేయడంతో ఏడుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. వాహనానికి అమర్చిన పేలుడు పరికరాన్ని మంగళవారం పేల్చివేయడంతో ఈ సంఘటన జరిగిందని ఇజ్రాయెల్ మిలిటరీ అధికారి బుధవారం తెలిపారు. గాజాలో ఈ సంఘటన ఇజ్రాయెల్ మిలిటరీకి ప్రాణాంతకమైనది. హమాస్‌తో యుద్ధం 2023 అక్టోబర్7న ప్రారంభమైన నాటి నుంచి 860 మంది ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందగా, వీరిలో 400 మంది గాజాలోనే మృతి చెందారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..

**ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..**


**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా నేతల హెచ్చరిక.**




**కొల్లాపూర్, జూన్ 25..(నేటి సత్యం ప్రతినిధి: ఎస్.పి. మల్లికార్జున సాగర్)**కొల్లాపూర్ నియోజక వర్గం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని, పోరాటాలను ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ, పరిపూర్ణం రామచందర్, జలకంమద్దిలేటి,ఎస్.పి.మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య,సీపీ నాయుడు, రమణలు ప్రభుత్వాన్ని పాలకులను హెచ్చరించారు.
కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం (కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిత్యం) లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భం గా సంఘం నాయకులు మాట్లాడుతూ నియోజవర్గం లో జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జర్నలిస్టులకు సర్వే నెంబర్ 72లో ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రొసిడింగ్ కూడా వచ్చిందన్నారు.

కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని వారు ఆవేదనలను వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్ మాట్లాడి ప్రొసీడింగ్లు కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు. బిజెపి టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు, కొల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు తమటం సాయికృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలను కొల్లాపూర్ లో ప్రారంభించిన జర్నలిస్టులకు బిజెపి పట్టణ శాఖ నుంచి ప్రత్యేకం గా అభినందనలు తెలియజేశారు . అదేవిధంగా మా పార్టీ తరపునుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు.
ఈరోజు ప్రజాస్వామ్యం లో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం ఏక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ యొక్క సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్ళు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సామాజిక సేవ లో ముందున్నటు వంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు.
పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరపునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు రాజేష్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు మాట్లాడారు. ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులు బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని కొల్లాపూర్ఆర్యవైశ్య సంఘం సుదర్శన్ శెట్టి , నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఆకుతోట శేషయ్య శెట్టి,ఆదివాసి ఉప సర్పంచ్ మల్లయ్య కురువయాదవ సంఘం మేకల రాముడు. టిడిపి ఆటో కమిటీ కన్వీనర్ పాలెం సుధాకర్ నాయుడు, సత్యం, రామకృష్ణ, దేవేందర్ నాయుడు, బరిగల సత్యనారాయణ యాదవ్, ఉరి సుధాకర్ లు సందర్శించి జర్నలిస్టులకు తమ మద్దతును తెలియజేశారు.
కొల్లాపూర్ పెంట్లవెల్లి పెద్దకొత్తపల్లి చిన్నంబావి మండలాలు నుండి వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు టీవీ జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.
అదే విధం గా వనపర్తి జిల్లా టి డబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జూటూరిరాములు , శ్రీనివాస్ గౌడ్, జాతీయ సంఘం సభ్యులు రమేష్,, రాష్ట్ర సంఘం సభ్యులు పెద్దూరిస్వామి, వనపర్తి జిల్లా నాయకులు వెంకటేష్ , గద్వాల జిల్లా జాతీయ సభ్యులు రంగమోని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టు సభ్యులు పాల్గొని శిబిరాన్ని సందర్శించి వారి సందేశాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షల కార్యక్రమం ను విజయవంతం చేసినందుకు, ఇండ్ల స్థలాల మంజూరి కొరకు ఉద్యమించి నందుకు కొల్లాపూర్ జర్నలిస్ట్ టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర జాతీయ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొల్లాపూర్ లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవో కు వినతి...




**కొల్లాపూర్, జూన్ 25 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో కు జర్నలిస్టులు బుధవారం రోజు వినతి పత్రం ను అందజేశారు.
కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం(మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిత్యం) లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ తాలూకా లోని జర్నలిస్టులు బుధవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్డిఓ కార్యాలయం ముందు బుధవారం రోజు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.
మొదటి రోజు రిలే నిరాహార దీక్షల అనంతరం రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్న జర్నలిస్టులు కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం చేరుకుని గతం లో కొల్లాపూర్ పట్టణం లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా పక్కా గృహ నిర్మాణాల కొరకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కొల్లాపూర్ మండలం చౌట బెట్ల గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 72 లోని ప్రభుత్వ భూములను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ ను కూడా విడుదల చేసి ఉన్నారని అట్టి స్థలం లో కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు ఆర్డీవోకు వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణము, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, యస్.పి. మల్లికార్జున సాగర్, మద్దిలేటి, కురుమయ్య, కారంగీ గోవింద్, భాను ప్రకాష్, కేశవులు, రమణ, శివ, పెరుమాళ్ళ స్వామి వనపర్తి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి**

**కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్రాష్ట్ర కార్యదర్శి**




**నేటి సత్యం హైదరాబాద్. జూన్ 25**భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని మక్దూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోడీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు. అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్ట పై మీద




**నేటి సత్యం. కొత్తూరు జూన్ 25**,ఈరోజు రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు మండల్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకు రావాలని వారు మహిళలకు సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితులు తెలియాలని వాటిపై పోరాటాలు చేయాలని మహిళలు ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కొత్తూరు మండల సెక్రెటరీ షకీల్ గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళా కమిటీ ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పడం, మహిళా సమయకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు చెప్పడం,జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమల గారు పాల్గొన్నారు నూతన కమిటీ బి బి ఫాతిమా ప్రధాన కార్యదర్శి అస్మ అధ్యక్షురాలు తపస్సు సహాయ కార్యదర్శి అస్మ ఉపాధ్యక్షులు జయమ్మ లతో కమిటీ వేయడం జరిగింది

## చేతబడి నెపంతో దాడి చేసి కొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కు వినతి**



**నేటి సత్యం.నగర్ కర్నూల్. జూన్ 25**తిమ్మాజిపేట మండలం చేగుంట గ్రామంలో చేతబడి నెపంతో దళిత గడ్డం కృష్ణయ్య పై దాడి చేసి చెప్పులదండ మెడలో వేసి నెత్తిన చెప్పు పెట్టి ఊరేగించి చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతూ బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ గారికి,కలెక్టరేట్ పరిపాలన అధికారి చంద్రశేఖర్ గారికి దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత అమానవీయం, ఆటవికం, అమానుషం అన్నారు. శనివారం సాయంత్రం ఘటన జరిగితే ఇప్పటికీ ఎలాంటి చర్యలు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే దోషులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, అలాగే బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వారికి ఉండడానికి సరైన ఇల్లు లేదు, తినడానికి తిండి లేదు చాలా దాయనీయమైన పరిస్థితిలో ఆ కుటుంబం ఉన్నదని వారికి వస్తు రూపేనా సహాయం చేయాలని, ఆర్థిక సాయం అందించాలని, మెరుగైన వైద్యం ప్రభుత్వ పరంగా అందించాలని, రక్షణ కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని, యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే మనలా ఇలాంటి సంఘటన జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తక్షణమే చేగుంట గ్రామంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు ప్రభుత్వ పరంగా అధికారులు పాల్గొని నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. సైన్సు టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ఎంతో పరిణతి చెందుతున్న ఈ కాలంలో దళితులు బలహీన వర్గాలు మూఢనమ్మకాలు నమ్మి గద్దెలు చెప్పేవారు చెప్పే మాటలు విని ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజినపల్లి మండల కేంద్రంలో రోడ్డు మీద నడి సెంటర్లో గద్దెలు చెపుతూ ఇలాంటి ఘటనలకు తోడ్పాటు ఇస్తున్నారని మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని వాటిని తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వైద్య పరంగా విజ్ఞాన పరంగా జిల్లాలో ఎంతో హాస్పిటల్లో టెక్నాలజీ అభివృద్ధికి చెందిన ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై ఇప్పటి ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా గ్రామాన్ని బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించకపోవడం విడ్డూరం అన్నారు. ఇప్పటికైనా బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించాలని, క్వింటాల్ బియ్యం వస్తురూపేన సహాయం చేయాలని, అలాగే ఇంతటి దారుణానికి వడికట్టి ఆటవిక చర్యకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు గడ్డం కృష్ణయ్య, అలాగే డి హెచ్ పి ఎస్ నాయకులు ఉషన్, బండి శ్రీను, కృష్ణయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు శంకుస్థాపన

**శేర్లింగంపల్లి నేటి సత్యం. జూన్ 25** శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణకు రేపు 45 కోట్ల రూపాయలతో శంకుస్థాపన..చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి..
చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ వరకు ₹45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు రేపు,జూన్ 26, 2025, గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ అరికెపుడి గాంధీ గారితో కలిసి ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రహదారి విస్తరణ పనులు పూర్తయితే చందానగర్ డివిజన్ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాలనీ వాసులకు రహదారి కష్టాలు తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు చందానగర్ ప్రాంత ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని ఆమె అన్నారు..

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025


# కులగణనా వెంటనే చేయాలి

## ఎమ్మెల్సీ నెల కంటి సత్యం



**నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 25** మోడీ ప్రభుత్వం 2025లోనే బీసీ కుల జన గణన చేపట్టాలి.రాష్ట్ర బీసీ బిల్లు వెంటనే ఆమోదించాలి. నెల్లికంటి సత్యం ఎంఎల్సీ. బీసీ ఉద్యమాలకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా 2025 లోనే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిసి చట్టాన్ని కేంద్రం వెంటనే ఆమోదించాలనీ నెల్లికంటి సత్యం అన్నారు.రాజ్ బహాదూర్ గౌర్ హాలులో బీసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్సీ సత్యం మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు ఈ దేశాన్ని అన్ని రంగాలలో తమ భుజస్కందాలపై మోస్తున్నారన్నారు .ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలు నాలుగవ శ్రేణి ప్రజలుగా అగ్రవర్ణపు ఆధిపత్యపార్టీలు గుర్తిస్తున్నాయన్నారు. దేశంలోని పశువులు పక్షులు, జంతువులను లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు బీసీలకు జనగణన ఎందుకు చేపట్టడం లేదన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు కడుతున్న పన్నుల మీద ఈ దేశం నడుస్తున్నదన్నారు కానీ విద్యలో ఉద్యోగ అవకాశాలు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమన్నారు.సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి 2025 లోనే బీసీ కుల జనగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు బిల్లు తేవాలన్నారు.అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి వారికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం తో మోడీ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాల పక్షపాతి అని తేలిపోయింది అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్నారు కానీ ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీసి ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా ఇవ్వాలన్నారు. బీసీల ఓట్లతో అధికారంరావడానికి, నేను కూడా బీసీనే అంటూ మోడీ బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం,బీసీల కులగనన చేయడానికి మొదట నిరాకరించినా తర్వాత దిగిరాక తప్పలేదు అన్నారు. బీసీ కుల జన గణను 2028 దాకా సాగదీసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందడానికి మోడీ ప్రభుత్వం ,బిజెపి పార్టీ కుట్ర చేస్తుందన్నారు. బీసీలకు మంత్రిత్వ శాఖను కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అగ్రవర్ణపు ఆధిపత్య ధోరణి తెలియచేస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు చేసిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలన్నారు, గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు.కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు.. రాష్ట్ర శాసనమండలిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలని బీసీల తరఫున మాట్లాడుతానన్నారు.రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీ హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి కావలసిన సహాయసహకారాలు అందిస్తామన్నారు.ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జులై 14న అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రధాన మంత్రికి కులజనగణన మీదా దరఖాస్తులు ఇవ్వాలనీ ,సంఘం విస్తరణ,లక్ష సభ్యత్వం చేర్పించడం, జిల్లా మహాసభలు జులై చివరి వరకు,రాష్ట్ర మహాసభలు ఆగస్టు మొదటి వారంలో నిర్వహించనున్నట్టు చెప్పారు.ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ నేదునూరి రాజమోళి, ఆఫీసు బేరర్లు బొడ్డు పెల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామి,బి బాలయ్య,బత్తిని సదానందం,ప్రమీల, పల్నాటి యాదయ్య,రమేష్ ,బాపు రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఇజ్జత్ నగర్. శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహవం ధ్వంసం చేసినా వారిని కఠినంగా శిక్షించండి.. గుడి కమిటీ సభ్యులు







**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 25** తేదీ24-6-25 మంగళవారం రోజున. రాత్రి సమయంలో. ఇజ్జత్ నగర్ కాలనీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహాన్ని. ధ్వంసం చేసి. వేరే విగ్రహాన్ని పెట్టిన దుండగులు.. గుడి కమిటీ సభ్యులు మాదాపూర్ పిఎస్ లో. కంప్లైంట్ చేయగా. ఇద్దరినీ అరెస్ట్ చేసినారు పోలీసులు.. . ధ్వంసం చేసిన. అగ్రకులాలకు చెందిన. శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లాను అడగగా . గత 30 సంవత్సరాల క్రితం దళితులు ప్రతిష్ట చేసిన విగ్రహం ఉండకూడదని ఆలోచనతో. విగ్రహానికి ధ్వంసం చేసి. కొత్త విగ్రహాన్ని. పెట్టినాము అని సమాధానం చెప్పినారు. వీరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని. మాదాపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక దళిత లు బీసీ ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేసి నారు.

సానుకూలంగా స్పందించిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి. విచారణ చేస్తూ ఉన్నారు.

దళితులు ప్రతిష్ట చేసిన అనే....నేపంతో. అమ్మవారి గుడినిలో విగ్రహాన్ని తొలగించిన. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు కోరుతున్నారు..

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే...




**కొల్లాపూర్, జూన్ 25 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)**గత 30 ఏళ్లు గా కొల్లాపూర్ పట్టణం లో విలేకరులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వ పరం గా పక్కా గృహ నిర్మాణాల స్థలాలను పంపిణీ చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల నిర్మాణ స్థలాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణ హాడ్ హాక్ కమిటీ సభ్యులు పాలెం సుధాకర్ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో పనిచేస్తున్న జర్నలిస్టులకు గత 30 ఏళ్లు గా పక్కా గృహ నిర్మాణ స్థలాలను మంజూరు చేయని ప్రభుత్వ నిర్లక్ష్యాలకు నిరసనగా ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్డీవో కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని జర్నలిస్టులు బుధవారం చేపట్టిన" రిలే నిరాహార దీక్ష" శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి జర్నలిస్టులకు తమ సంఘీ భావము ను తెలియజేశారు.

జర్నలిస్టులకు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పాలెం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ 30 ఏళ్లుగా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నా కొల్లాపూర్ కు 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగిన జూపల్లి కృష్ణారావు విలేకరులకు ప్రభుత్వము నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయక పోవడం ఆయన అసమర్థతకు నిదర్శనమని సుధాకర్ నాయుడు విమర్శించారు.

జర్నలిస్టులు న్యాయ బద్ధం గా అడుగుతున్న ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం తో పాటు, నూతన అక్రిడేషన్లను జారీ చేయాలని, జర్నలిస్టు కుటుంబ సభ్యుల అందరికీ ఉచితం గా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం, రైల్వే ప్రయాణ సౌకర్య పాసులను ఇవ్వాలని కొల్లాపూర్ లో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రభుత్వ పరం గా స్థలము ను కేటాయిస్తూ , ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని ప్రభుత్వమే చేపట్టి నిర్మించాలని సుధాకర్ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు పాలెం సుధాకర్ నాయుడు తో పాటు కొల్లాపూర్ తాలూకా సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వి. సుధాకర్, కొల్లాపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరిగెల సత్యనారాయణ యాదవ్, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, పాన్గల్ మండలం అధ్యక్షులు దేవేంద్ర నాయుడు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు కొనమోని సత్యనారాయణ లు కొల్లాపూర్ తాలూకా తెలుగుదేశం పార్టీ తరఫున సంఘీభావం ను తెలియజేశారు.

# మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట కార్యక్రమం.




**నేటి సత్యం. శేర్లింగంపల్లి. జూన్ 25** శేరిలింగంపల్లి తెలుగు నాడు: హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జ్ వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హాఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.

# : రాఘవేంద్ర కాలనీలో స్ట్రాం వాటర్, డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన: కార్పొరేటర్



**కొత్తపేట్ : జూన్ 25 (నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** స్ట్రాం వాటర్ పైప్ లైన్ పనులు చేస్తున్నప్పుడు కాలనీ వాసుల డ్రైనేజ్ పైప్ లైన్లు అన్ని పాడైపోయాయని వాటి మరమ్మత్తులు ఆపేసారని కాలనీవాసులు కార్పొరేటర్ పవన్ కుమార్ కి తెలియజేయడంతో వారు వెంటనే రాఘవేంద్ర కాలనీకి వెళ్లి జిహెచ్ఎంసి ఏఈ షరీఫ్ జలమండలి ఏఈ శ్రవంతి రెడ్డి పిలిపించి సమస్యలను పరిశీలించారు. స్ట్రాం వాటర్ పైపు లైన్ పనులు పూర్తి అయిన వెంటనే జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులు సమన్వయంతో పగిలిపోయినటువంటి డ్రైనేజ్ పైప్ లైన్లు వెంటనే మరమ్మత్తులు చేసేలా చూడాలని కార్పొరేటర్ వారికి తెలియజేశారు. కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా మరమ్మత్తు పనులను చేయాలని అధికారులకు సూచించారు., ఈ పర్యటనలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దయాకర్, కాలనీ వాసులు యాదయ్య, సంజీవ్ గౌడ్, రాందాస్, నాయకులు సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు దంతాల స్మగ్లింగ్ గుట్టురట్టు లి




**ఎల్బీనగర్ : జూన్ 25 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న** ఎల్బీనగర్, ఎస్ ఓ టి హయత్ నగర్ అటవీ శాఖ అధికారులు ఏనుగు దంతాలను స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్ రేకులకుంట ప్రసాద్ ని పట్టుకున్నారు. అతడి వద్దనుండి కోట్ల విలువచేసే రెండు ఏనుగు దంతాలు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. శేషాచలం అడవిలో నుండి ఏనుగు దంతాలు తీసుకువచ్చి హైదరాబాద్ నగరంలో అమ్మే ప్రయత్నంలో దొరికిపోయినట్లు పోలీసులు తెలిపారు. రాచకొండ సి పి సుధీర్ బాబు నేతృతత్వంలో బృందం ఈ కేసును చేదించింది.

# నూతన సీఐ మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన: ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్





**ఇబ్రహీంపట్నం: జూన్ 25(నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డిని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... శాంతి భద్రతలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు భరత్ రెడ్డి, శేఖర్, లింగం నియోజకవర్గం (ఎన్ యస్ యు ఐ) కార్యదర్శి బోడ విజయ్, గ్రామ అధ్యక్షులు కోడూరి పాండు పి.ప్రభు, కే యాదగిరి, పాల్గొన్నారు

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!







శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే శివస్య హృదయం విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువ్కైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడ్కైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారథ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.

క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువైపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ క్షేత్రపాలకుడు జనార్ధనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభైరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ.దూరంలో ఉంది ఆలయం.శివ, కేశవుల ఆలయాలతోబాటు శక్తిపీఠం కూడా కొలువ్కైన క్షేత్రం ఇది. దక్షప్రజాపతి యజ్ఞం చేసిన ప్రదేశం ఇదేనట. ఇక్కడ కొలువుదీరిన ముక్కంటిని శ్రీరాముడు, సూర్యుడు, ఇంద్రుడు పూజించారన్నది పౌరాణిక కథనం. తారకుడి సంహారానంతరం శివలింగ భాగం ఇక్కడ పడిందన్న విషయాన్ని తెలుసుకున్న సప్తర్షులు, సప్తగోదావరీపాయలతో వచ్చి ఆ భీమేశ్వరుడికి అభిషేకం చేయాలనుకున్నారు. మార్గమధ్యంలో సప్తర్షులు తెస్తోన్న గోదావరులు తన యజ్ఞాన్ని ఎక్కడ ముంచేస్తాయోనన్న భయంతో తుల్య రుషి వారించబోయాడట. ఇరువర్గాలమధ్యా వాదోపవాదనలు జరగడంతో తెల్లారిపోయింది. ఈలోగా శివలింగానికి సూర్యభగవానుడు ప్రథమ సుప్రభాత అభిషేకం చేసేశాడు. అప్పుడు వ్యాసమహర్షి రుషులను శాంతపరిచి, ఆ పాయల్లో కొన్నింటిని అంతర్వాహినిగా మార్చి, ఆలయ సమీపంలోని పుష్కరిణిలో కలిసేలా చేశాడు. అందుకే ఇక్కడి పుష్కరిణిని 'సప్తగోదావరి' అని పిలుస్తారు. ఈ నీటితోనే స్వామికి నిత్యాభిషేకం చేస్తుంటారు. రెండు ప్రాకారాలతో రెండంతస్తులుగా ఉండే ఈ ఆలయాన్ని క్రీ.శ. 892-922 మధ్య కాలంలో తూర్పు చాళుక్య రాజైన చాళుక్య భీమ కట్టించినట్లు శాసనాల్లో ఉంది. భీమేశ్వరస్వామిగా ఆరాధించే ఇక్కడి శివలింగం ఎత్తు 9 అడుగులు. రెండు అంతస్తుల్లోనూ కనిపించే ఈ లింగానికి అభిషేకాదుల్ని పై అంతస్తునుంచే చేస్తారు. భానుడి తొలికిరణాలు నేరుగా ఈ లింగంమీదపడటం ఆలయ ప్రత్యేకత. అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన ఇక్కడి అమ్మవారిని మాణిక్యాలదేవిగా కొలుస్తారు. ఆలయ ప్రాంగణంలో భైరవుడు, విరూప, వామన... ఇలా పలు దేవతలూ కొలువ్కై ఉన్నారు. రాజమండ్రి, కాకినాడ వరకూ రైల్లో వెళితే అక్కడ నుంచి బస్సులో వెళ్లవచ్చు.అమరారామం : కృష్ణాతీరంలో అమరావతి పట్టణంలో కొలువ్కైనదే అమరలింగేశ్వరాలయం. శివుడి ఆదేశం మేరకు శివలింగ శకలం పడిన చోటుకి చేరుకుని పెరిగిపోతున్న లింగాన్ని ఇంద్రుడు ప్రతిష్ఠించినట్లు చెబుతారు.

# బీసీలను అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...




**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 25 (మూడికే రమేష్ యాదవ్):**బీసీ రిజర్వేషన్ చేయకముందే ఎలక్షన్ పెట్టడం నిర్జూర్యం బీసీ రిజర్వేషన్ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి తక్షణమే రిజర్వేషన్ ఏర్పాటు ఎలక్షన్ కు వెళ్లాలి రాష్ట్ర ప్రభుత్వం గడచిన 22 నెలకొస్తున్న ఇంతవరకు రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగించడం లేదు బీసీలకు తగిన న్యాయం చేయాలని ఇది రాజ్యాంగ విరుద్ధంగా బీసీలకు అన్యాయం జరుగుతుంది.ఎలక్షన్లో పోటీ చేయడం అంటే అనగారిన వర్గాల పెత్తనం ఇంకెన్ని రోజులు కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అనగా తొక్కడం సమంజసం కాదు బీసీలు తలుచుకుంటే బీసీలమే ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే విధానం ఇకముందు జరుగుతుంది. సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# గన్నేరువరం మండలం హన్మాజిపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ సమావేశం



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 25 (ముడికే రమేష్ యాదవ్** గన్నేరువరం మండలం హన్మాజిపల్లి గ్రామంలో ఈరోజు సిపిఐ మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో చోక్కల్ల శ్రీశైలం మాట్లాడుతు గన్నేరువరం మండలంలోని రైతులకు పూర్తి స్థాయిలో రుణా మాఫీ కాలేదని , రుణ మాఫి కాని వారికి ఇంకా ఏ హామి ఇవ్వలేదు వారికీ మేము భరోసా ఇస్తాము అని కూడా అనడం లేదు వారికీ కచ్చితమైన భరోసా ఇవ్వాలని ఇది లేకుండా ,కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకోవడం సరి కాదని ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడంలో కూడ విఫలం అయింది. అని, మండల కేంద్రానికి సరియైన రోడ్డు కూడ లేదని , మండలం ప్రభుత్వం కార్యాలయాలు నిర్మించాలని మరియు ఆరోగ్యం కేంద్రం పనులు వెంటనే ప్రారంభం చేయాలనీ మండలం లో నిర్మించిన టు వంటి డబుల్ బెడ్ రూములు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ గన్నేరువరం మండల తహసీల్దార్ అఫీస్ తేది:30/06/2025 సోమవారం నాడు ముట్టడి చేస్తామని పార్టీ కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం పిలుపునిచ్చారు. ఇట్టి ముట్టడి కి జిల్లా కార్యదర్శి హాజరు అవుతారు అని సోమవారం నివ్వహించే తహసీల్దార్ అఫీస్ ముట్టడి కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు ,రైతులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శిలు కూన మల్లయ్య ,పిప్పల్ల కనకయ్య ,మండల యువజున నాయకుడు మొలుగూరి అంజనేయులు ,మండల నాయకులు గుండ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి బోయిని తిరుపతి, గన్నేరువారం గ్రామ శాఖ సహాయకార్యదర్శిబొమ్మకంటి ఆంజనేయులు , నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మహాశయ ఈ ప్రొసీడింగ్ ప్రకారమైనా మాకు ఇండ్ల స్థలాలను ఇప్పించలేరా..?



GOVERNMENT OF TELANGANA
COLLECTORATE :: NAGARKURNOOL

No.E2/1558/2022 Dated:07.02.2023

PROCEEDINGS

Present:- Sri.P.Uday Kumar, I.A.S., Collector & District Magistrate, Nagarkurnool.

Sub:- 2BHK Housing Programme – Nagarkurnool District – Kollapur Assembly Constituency – Certain Houses sanctioned – Handing over advance Possession in Sy.No.72/3 to an extent Ac 1.20 gts situated at Choutabetla Village Kollapur Mandal for construction of 2BHK Houses – Orders - Issued.

Ref:- 1. A/o Sri B Harshavardhan Reddy, Hon'ble MLA of Kollapur A.C. Dated: 23.11.2022
2. Revenue Divisional Officer, Nagarkurnool Lr No C/144/2021. Date: 27.12.2022
3. Note orders of the Collector, Nagarkurnool. Date: 07.02.2023

ORDER:

In the reference 1st cited, the Hon'ble MLA of Kollapur A.C has requested to provided (30) Double Bedroom Houses at Kollapur Mandal Head quarter out of sanctioned (250) Houses for Kollapur Assembly Constituency.

In this regard, Revenue Divisional Officer, Kollapur has reported that Sy no 72/3, to an extent Ac.1.20gts situated in the limits of Choutabetla Village of Kollapur Mandal is classified as Government which is free from encroachment and not assigned to any one and proposed to allot for construction of 2BHK Houses at Kollapur.

In view of the above, Tahsildar, Kollapur Mandal is hereby directed to hand over advance possession of Ac1.20 gts Govt. land in Sy.No. 72/3 situated at Choutabetla Village of Kollapur Mandal to the District R &B Officer, Nagarkurnool under proper cover of Panchanama for the construction of 2BHK Houses, pending finalization of alienation proceedings.

Sd/-
District Collector,
Nagarkurnool.

//Attested//
Superintendent
E-Section

To
Tahsildar, Kollapur.
Revenue Divisional Officer, Kollapur
District R &B Officer, Nagarkurnool

**కొల్లాపూర్, జూన్ 25(నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్).**గత ప్రభుత్వ హయాం లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడానికి సేకరించి పెట్టి ప్రోసిడింగ్ ను విడుదల చేశారని అట్టి ప్రొసీడింగ్ ప్రకారమైన మంత్రి హెూదాలోనైన మాకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించలేరా మంత్రి గారు అని కొల్లాపూర్ లోని జర్నలిస్టులు కొల్లాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను ప్రశ్నిస్తున్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ కొరకు అప్పటి కల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ సిఫారసు 23-11-2022 మేరకు కొల్లాపూర్ మండలము లోని చౌటబెట్ల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 72/3 లోని ఒక ఎకరా 20 గుంటల భూమిని సేకరించి 7-2-2023 న ప్రొసీడింగ్ ను విడుదల చేశారని అయితే అప్పట్లో ఎన్నికలు రావడంతో అట్టి భూమిని జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కొరకు పంపిణీ చేయలేకపోయారని జర్నలిస్టులో తెలియజేశారు. గతం లో ఐదు పర్యాయాలు వరుసగా కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికై మొదట్లో కాంగ్రెస్ ,రెండవసారి ఇండిపెండెంట్ గా మూడోసారి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ రాష్ట్ర మంత్రిగా పదవిని చేపట్టిన మంత్రి జూపల్లి కృష్ణారావు కు కొల్లాపూర్ లోని జర్నలిస్టులు గత 3 5 ఏళు ్లగా పక్కా ఇండ్లు గృహ నిర్మాణాలు లేక అనేక ఇబ్బందులు ఇక్కట్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి మొత్తం కులంకషము గా నీకు తెలుసు కదా..? మరి ఎందుకు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయలేక పోయారని మంత్రిగా కూడా ఇండ్ల కాలని పంపిణీ చేయలేని అసమర్ధుడివా అని కొల్లాపూర్ లో ఇండ్ల స్థలాల మంజూరి కొరకై రిలే నిరాహార దీక్షలను చేస్తున్న జర్నలిస్టులు మంత్రి జూపల్లి కృష్ణారావును ఘాటు గా ప్రశ్నిస్తున్నారు.

ఇస్తాను చూస్తాను అనే సమాధానాలు చెప్పకుండా ఇప్పటికైనా మంత్రి హెూదాలోనైనా కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు 2023లో విడుదల అయిన ప్రొసీడింగ్ ప్రకారం సర్వేనెంబర్ 72/3 లో సేకరించి ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇప్పటికైనా మంజూరు చేయించి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కొల్లాపూర్ లో బుధవారం రిలే నిరాహారాలు దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

# నిజమైన స్నేహభక్తి!



పరమాత్మ అనుగ్రహాన్ని పొందడానికి చూపించే నవవిధ భక్తుల (శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం లేదా స్నేహం, ఆత్మనివేదనం)లో స్నేహభక్తి ఒకటి. భగవంతునితో స్నేహం చేసి, దానితో సమానంగా భక్తిని ప్రదర్శించగలగడం అందరివల్లా అయ్యే పనికాదు. దీనిలో అద్భుత విజయం సాధించిన ఏకైక పౌరాణిక పురుషోత్తముడు కుచేలుడు. 'కృష్ణ-కుచేల స్నేహం' లోకానికే ఆదర్శం. స్నేహానికి 'పేద-ధనిక భేదం' లేదని ఈ కథ చాటుతున్నది. కృష్ణ-కుచేలుల స్నేహం ఎంత ప్రాణప్రదమో అంత పవిత్రం. అది విడదీయరానిది. వారి నడుమ స్వార్థానికి తావుండదు. అడిగిన తర్వాతే ఇచ్చేవారు సామాన్యులు. అడక్కుండా ఇచ్చేవారు గొప్పవారు. కృష్ణుడిది అంతటి గొప్పస్నేహం.

కుచేలుని నిర్మల మనసు తెలిసిన నేస్తం ఆ పరంధాముడు. సాందీప మహర్షివద్ద బాల్యమిత్రులుగా విద్య నేర్చుకొని గురువుకు గొప్పపేరు తేవడమే కాక స్నేహానికి వన్నె తెచ్చారు కృష్ణ-కుచేలులు. కుచేలుని అసలు పేరు సుధామ. 'కుత్సితః చేలః కుచేలః'. ఆయన చినిగిన బట్టలు గలవాడు. కటిక పేదరికం. విద్య ముగిసాక గృహస్థుడైనాడు. గుణవతి, శీలవతి, అనుకూలవతి అయిన భార్య లభించింది. సంతానానికి కొదువ లేదు. కానీ, దరిద్రానికి ఆకలెక్కువ కదా! అంత పెద్ద కుటుంబాన్ని పోషించుకోలేని దుర్భర పరిస్థితి. కాలం ఎంత పరీక్ష పెట్టినా గోవింద నామస్మరణను మాత్రం కుచేలుడు మానలేదు.

ఒకానొక సంక్లిష్ట పరిస్థితిలో కుచేలునితో భార్య, 'మీ బాల్యమిత్రుడైన శ్రీకృష్ణుని దర్శనానికి వెళ్లండి' అని ప్రాధేయపూర్వకంగా సూచిస్తుంది. 'అప్పుడు మన దారిద్ర్యం తొలగే మార్గం లభించవచ్చు' అన్నది ఎంతో ఆశగా. కుచేలుడూ 'చిన్ననాటి మిత్రుణ్ణి కంటినిండా చూసుకోవచ్చన్న' ఆనందంతో భార్య మాటను కాదనలేకపోయాడు. తక్షణమే కొన్ని అటుకులు భర్త కండువా కొసకు కట్టిచ్చింది. కృష్ణ నామస్మరణతోనే కృష్ణుని భవనంలోకి ప్రవేశిస్తాడు. 'ద్వారపాలకులు తనను లోపలకు వెళ్లనిస్తారో లేదోనని' అనుమాన పడుతుండగా, అనుకొన్నంతా జరిగింది. అక్కడి వారు అడ్డుకొన్నారు. ఎలా తెలిసిందో ఏమో స్వయంగా కృష్ణుడే అక్కడకు వచ్చి, స్వయంగా కుచేలుణ్ణి తోడ్కొని వెళతాడు. తన్మయత్వంతో కౌగిలించుకొంటాడు. తన మృదుతల్పంపై కూర్చోపెట్టుకొంటాడు. రుక్మిణీ సమేతంగా బాల్యమిత్రుడైన ఆ నిరుపేద బ్రాహ్మణునికి అర్ఘ్య పాద్యాలతో కాళ్లు కడుగుతాడు. 'నమోస్తనంతాయ సహస్రమూర్తయే సహస్ర పాదాక్షి శిరోరు బాహవే' అంటూ ఆ నీటిని కృష్ణ దంపతులిద్దరూ తమ శిరస్సులపై చల్లుకొంటారు. అతిథి పూజ చేస్తారు. షడ్రసోపేతమైన భోజనం వడ్డిస్తారు. కృష్ణుడిని చూసిన ఆనందంలో కుచేలుడు వచ్చిన పనినే మరిచి పోతాడు. తనపట్ల చూపుతున్న ఆదరణకు ఉబ్బితబ్బిబ్బవుతాడు.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

### శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

### కలలో శివయ్య శరీరం కనిపిస్తే..

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది.రుణాలు తీసుకునే రైతుల్కైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది.దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాల్కైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు
(ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూలై -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.




ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి.అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి.నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్‌గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫెన్ ఏ 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి.సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి.దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథ్కెల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి.బొప్పాయిలో జూలై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు.సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి.ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డైఫెన్‌కొనజోల్ 25% ఇ.సి.0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథైల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి.0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.


తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూలై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూలై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి.కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్లమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంద్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును).తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి.విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వ మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి.కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును.ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి.కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:** గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి.పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డైకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి.మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూలైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాల్కైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాల్కైతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి.నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025

# ప్రపంచ రంగస్థలం

## అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకూలాల్సిందే !

## గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారపోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొడ్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900–800లో రాసిన గ్రీకు నాటకాలలో హొమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోఇస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్టు ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

### గ్రీకులే ఆద్యులు..

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

### అవన్నీ విషాదాంత కథలే..

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

### రోమన్‌లో వినోద క్రీడగా..

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆండ్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

### ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మోలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆండ్రోమాన్, బెరినైన్, ఫెడ్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెడ్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణమాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెడ్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

### జర్మనీలో జాతీయ నాటకశాల..

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్థం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్టోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాటన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

### అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

### బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు.ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్బర్డ్ శైలికి చెందినవి. 'ది హొమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

### చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ ఫోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

### జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్సన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

### అంతిమంగా స్పృశించేది నాటకమే..

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళూ నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

### తెలుగు రాష్ట్రాల్లో..

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

### వ్యవహారిక భాషలో సంచలనం..

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.


ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంధికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

### పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 26 జూన్ 2025

# ఓంకార్ తమ్ముడు.. ఈసారి 'శివం భజే'




తెలుగు టెలివిజన్ రంగంలో యాంకర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న ఓంకార్ ఆ తరువాత డైరెక్టర్ గా మారిన విషయం తెలిసిందే. ఇక అతని తమ్ముడు అశ్విన్ బాబు రాజుగారి గది సినిమాలతో మంచి గుర్తింపు అందుకున్నాడు. అనంతరం సోలోగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న అశ్విన్ ఇప్పుడు కొత్త ప్రొడక్షన్ లో సినిమా చేస్తున్నాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం. 1లో నటుడు అశ్విన్ బాబు ఒక డిఫరెంట్ సినిమా చేస్తున్నాడు. మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అప్సర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక సినిమాకు సంబంధించిన టైటిల్ తోనే మేకర్స్ పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసే ప్రయత్నం చేశారు. సీఎంతో ఉపాసన భేటీ 'శివం భజే' అనే టైటిల్ ను ఎనౌన్స్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ అద్భుతమైన టైటిల్ పోస్టర్‌లో శివుని గంభీరమైన చిత్రాన్ని హైలెట్ చేశారు. హీరో ఎత్తైన పర్వతాల నడుమ ఒక వీరుడిగా నిలబడినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాలో అశ్విన్ బాబు సరసన దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక మేకర్స్ ఇప్పటికే 80% షూటింగ్‌ను పూర్తి చేశారు. మిగిలిన షూటింగ్ ను వీలైనంత త్వరగా ఫినిష్ చేయాలని అనుకుంటున్నారు. ఇక ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. "అశ్విన్ అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఒక విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం వినోదం, యాక్షన్, ఎమోషన్, థ్రిల్‌ల మేళవింపుతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మా దర్శకుడు అప్సర్ కథ మరియు అరుదైన స్క్రీన్‌ప్లేపై నమ్మకంతో ఉన్నాము.

సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉన్నాయి. అదే గ్లామర్ డోస్ మా మొదటి ప్రొడక్షన్ వెంచర్‌లో మా హీరో అశ్విన్, ప్రతిభావంతులైన అర్బాజ్ ఖాన్, తమిళ నటుడు సాయి ధీనా హైపర్ ఆదితో కలిసి పని చేస్తున్నందుకు హ్యాపీగా ఉంది. అలాగే చాలా మంది ప్రతిభావంతులైన నటీనటులు సాంకేతిక నిపుణులు మా చిత్రంలో భాగమయ్యారు. ప్రస్తుతం షూటింగ్ చివరి షెడ్యూల్‌లను పూర్తి చేసే పనిలో ఉన్నాం. ఇక 'శివం భజే'ని గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాము.. అని నిర్మాత అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ.. ప్రేక్షకులను అలరించేలా కమర్షియల్ అంశాలతో కూడిన విభిన్నమైన కథ ఇది. మా హీరో అశ్విన్‌బాబు, అర్బాజ్ ఖాన్‌తో కలిసి నిర్మాత మహేశ్వర్ రెడ్డి గారి గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమా చేయడం అద్భుతమైన అనుభూతినిచ్చింది. షూటింగ్ లాస్ట్ లో ఉంది. ఇక 'శివం భజే' అనేది మా సినిమాకు సరైన టైటిల్ అని భావిస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించిన అద్భుతమైన అప్‌డేట్‌లు త్వరలో వెలువడనున్నాయని దర్శకుడు తెలియజేశారు.

# వార్ 2 నెక్స్ట్‌లెవెల్ ప్లానింగ్ ఫిక్స్..!



తర్వాత దేవర సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా తర్వాత హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 సినిమాలో నటిస్తున్నాడు. యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్ లో అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే వార్ 2 కోసం కొత్త టెక్నాలజీని వాడుతున్నారని తెలుస్తుంది. వార్ 2 అవుడ్ డోర్ యాక్షన్ ఘట్టాల కోసం బాడీ డబుల్స్ తో షూట్ చేస్తారని తెలుస్తుంది. ముందు బాడీ డబుల్స్ తో తీసి ఆ తర్వాత వి.ఎఫ్.ఎక్స్ ని వాడి హృతిక్ రోషన్, ఎన్.టి.ఆర్ ఫేస్ లను స్వాప్ చేస్తారని తెలుస్తుంది. గోడవపడే ఫ్యాన్స్.. ఎన్టీఆర్ ఇచ్చిన స్ట్రోక్ గుర్తుందా.. కామన్ గా అయితే సినిమాలో భారీ యాక్షన్ సీన్స్ ని డూప్ లతో కానిచ్చేస్తారు. అయితే ఆ టైం లో హీరోలు లొకేషన్స్ లోనే ఉండాల్సి ఉంటుంది. కానీ ఈ కొత్త టెక్నాలజీ వల్ల సెట్ లో హీరోలు లేకుండానే షూట్ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. సరికొత్త మోషన్ టెక్నాలజీ తో ఈ సీన్స్ చేయబోతున్నారని తెలుస్తుంది. వార్ 2 కోసం హృతిక్ ఆల్రెడీ డేట్స్ ఇచ్చాడు. ప్రస్తుతం హృతిక్ ఈ సినిమా షూటింగ్ లోనే ఉన్నాడు. ఈ సినిమాకు గాను హృతిక్ రోషన్ 55 నుంచి 60 కాల్స్ షీట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ వార్ 2 ని నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ తో చేస్తున్నారని అర్థమవుతుంది. వార్ 2 కోసం తారక్ ఏప్రిల్ లో డేట్స్ ఇచ్చాడట. హృతిక్, ఎన్టీఆర్ ఇద్దరి కాంబో సీన్స్ అన్నీ ముంబైలో జరుగుతాయని తెలుస్తుంది. జూన్ లేదా జూలైలోనే షూటింగ్ పూర్తి చేసి సినిమా స్పెషల్ ఎఫెక్ట్స్, పోస్ట్ ప్రొడక్షన్ కోసం ఎక్కువ టైం తీసుకుంటారని తెలుస్తుంది. తెలుస్తున్న సమాచారం ప్రకారం వార్ 2 సినిమాను నెక్స్ట్ ఇయర్ ఆగస్టు కి రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. 2019 లో వచ్చిన వార్ సినిమాకు సీక్వెల్ గా వార్ 2 వస్తుంది. అయితే వార్ లో ఉన్న హృతిక్ ఈ పార్ట్ 2 లో కొనసాగుతుండగా అందులో నటించిన టైగర్ ష్రాఫ్ బదులుగా తారక్ వచ్చి చేరాడు. ట్రిపుల్ ఆర్ తో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న ఎన్.టి.ఆర్ వార్ 2 లో భాగం అవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పై అంచనాలు డబుల్ అయ్యాయి.

# 19 ఏళ్ళ కెరీర్.. ఇలాంటి డైరెక్టర్‌ను చూడలేదు: తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 19 ఏళ్లు అవుతున్నా.. ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఈ అమ్మడు.. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. సినిమాలు, వెబ్ సిరీస్ లతో సందడి చేస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ఆడిపాడిన తమన్నా.. ఇప్పుడు మరో తెలుగు సినిమా చేస్తోంది. అయిన ఓదెల రైల్వే స్టేషన్ మూవీకి సీక్వెల్ గా ఓదెల-2 తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ లో హెబ్బా పటేల్ లీడ్ రోల్ పోషించింది. ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇటీవల మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్.. తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో తమన్నా లుక్ చూసి ఒక్కసారిగా అంతా షాకయ్యారు. పెద్ద జట్టుతో ఢమరుకం చేతబట్టి శివశక్తిగా తమన్నా కనిపించింది. అయితే ఈ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ సంపత్ నంది ఆనందం వ్యక్తం చేశారు. ఆ సినిమాకు సంపత్ నంది క్రియేటర్‌గా వర్క్ చేస్తున్నారు. అలాగే ఆయన సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇక కాదు తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్ డిజైనింగ్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ స్పెషల్ థ్యాంక్స్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆ పోస్ట్ కు తమన్నా రిప్లై ఇస్తూ సంపత్ నందిపై ప్రశంసలు కురిపించింది. "ఏదైనా సినిమా తీయడం అనేది అందరూ కలిసి సమన్వయంగా పనిచేయడమని నేను ఎప్పుడూ గట్టిగా నమ్ముతాను. ఒక్కరి విజన్ తో మూవీ మొదలైనా టీమ్ అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్ పుట్ వస్తుంది. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారు. నా 19 ఏళ్ల సినీ కెరీర్ లో సంపత్ నంది లాంటి పర్సన్ ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించడం ఎప్పుడూ చూడలేదు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చింది. అది అందరికీ నచ్చింది" అని తమన్నా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్నా.. ఇప్పటికే సంపత్ నంది డైరెక్షన్ లో రచ్చ, బెంగాల్ టైగర్, సీటిమార్ సినిమాల్లో నటించింది. మరోవైపు, ఓదెల-2కు అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్ తో కలిసి సంపత్ నంది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, కేజీఎఫ్ ఫేమ్ వశిష్ట ఎన్ సింహా కూడా ఈ సీక్వెల్ లో నటిస్తున్నారు. మరి ఈ సినిమాతో తమన్నా ఎలా అలరిస్తుందో చూడాలి.



# దీపికా పదుకొనె డిమాండ్‌కి నిర్మాతలు షాక్..!

భాషతో సంబంధం లేకుండా ఈమధ్య అన్ని సినిమాలు నేషనల్ వైడ్ గా సూపర్ స్టామినా చూపిస్తున్నాయి. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాల ప్రభంజనం గురించి తెలిసిందే. బాహుబలితో మొదలైన ఈ ప్రస్థానం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో తెలుగు సినిమా అంటే ఒకప్పుడు చిన్న చూపు చూసిన తారలంతా కూడా ఇప్పుడు ఇక్కడ ఛాన్స్ వస్తే నటించేందుకు రెడీ అనేస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపికా పదుకొనె, జాన్వి కపూర్, శ్రద్ధ కపూర్, దిశా పటాని, కియరా అద్వాని తెలుగు సినిమాల్లో నటిస్తున్నారు. న్యూడ్ సీన్ పై నటి సంచలన వ్యాఖ్యలు! ప్రభాస్ కల్కి సినిమాతో తొలిసారి తెలుగు సినిమా చేస్తుంది దీపిక పదుకొనె. వైజయంతి మూవీస్ బ్యానర్ లో 500 కోట్ల పైన బడ్జెట్ తో వస్తున్న కల్కి సినిమాలో నటించేందుకు దీపిక పదుకొనె 10 కోట్ల దాకా రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. బాలీవుడ్ లో కూడా సినిమాకు 10 నుంచి 15 కోట్ల దాకా పారితోషికం అందుకుంటున్న దీపిక పదుకొనె తెలుగు సినిమాల్లో కూడా అదే రేంజ్ డిమాండ్ చేస్తుంది. కల్కి సినిమా తర్వాత అల్లు అర్జున్ త్రివిక్రం కాంబినేషన్ లో రాబోతున్న సినిమాలో కూడా దీపిక పదుకొనె హీరోయిన్ గా నటిస్తుందని టాక్. ఈ సినిమాలో నటించేందుకు అమ్మడు భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుందట. కల్కి సినిమాకు 10 కోట్ల దాకా తీసుకున్న అమ్మడు అల్లు అర్జున్ సినిమాకు మరో ఐదు కోట్లు అదనంగా అడుగుతుందని తెలుస్తుంది. అంటే ముచ్చటగా 15 కోట్ల దాకా దీపిక డిమాండ్ చేస్తుంది.

నేషనల్ వైడ్‌గా దీపికాకు ఉన్న ఫాలోయింగ్ క్రేజ్ దృష్టిలో పెట్టుకుంటే ఆమె అడిగిన రెమ్యునరేషన్ సరైనదే అని చెప్పొచ్చు. అల్లు అర్జున్ త్రివిక్రం ఈసారి పాన్ ఇండియా సబ్జెక్ట్ తో వస్తున్నారని తెలుస్తుంది.

గుంటూరు కారం తర్వాత త్రివిక్రం కొద్దిపాటి గ్యాప్ తీసుకుని అల్లు అర్జున్ తో సినిమా మొదలు పెట్టాలని చూస్తున్నారు. పుష్ప 2 రిలీజ్ వరకు బన్నీ బిజీ కాబట్టి ఈలోగా కథ పూర్తి చేసుకునే ఆలోచనలో ఉన్నాడు గురూజీ. సినిమాలో దీపిక పదుకొనె హీరోయిన్ అనగానే అల్లు ఫ్యాన్స్ సినిమాపై మరింత ఎగ్జైటెడ్ గా ఉన్నారు. పుష్ప 2 తర్వాత బన్నీ ఇమేజ్ మరింత పెంచేలా ఈ సినిమా ప్లాన్ చేస్తున్నారు త్రివిక్రం.

# జక్కన్న కోసం మహేష్.. ఎన్నేళ్ళు?



రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ మూవీగా ఈ సినిమాని కెఎల్ నారాయణ నిర్మించబోతున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి చేయబోయే సినిమా ఇదే కావడంతో ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ సినిమాతోనే హాలీవుడ్ లెజెండరీ దర్శకులని జక్కన్న మెప్పించారు. అలాగే ఆస్కార్ రేసులో కూడా నిలబడి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డుని నాటునాటు పాటకి గాను అందుకున్నారు. ఈ కారణంగా సూపర్ స్టార్ తో చేయబోయే సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. జక్కన్న కూడా ఈ అంచనాలని అందుకోవడానికి పక్కా ప్లానింగ్ తోనే మూవీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విజయేంద్రప్రసాద్ ఈ మూవీ కథ సిద్ధం చేశారు. సినిమా రెండు భాగాలుగా ఈ చిత్రం ఉండే అవకాశం ఉందని గతంలో విజయేంద్రప్రసాద్ చెప్పారు. రెండు భాగాలుగా అంటే బాహుబలి సిరీస్ కోసం ఎంత టైం తీసుకున్నారో అంతే స్థాయిలో ఈ మూవీకి కూడా తీసుకునే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు సినిమాకి సంబంధించి ఎలాంటి అఫీషియల్ ప్రకటన రాలేదు. అయితే మహేష్ బాబు ఫారిన్ లో జక్కన్న సినిమాలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా సిద్ధం అవుతున్నాడు అనే ప్రచారం నడుస్తోంది. త్వరలో మూవీ వర్క్ షాప్ స్టార్ట్ చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని కూడా టాక్ వినిపిస్తోంది. అలాగే మహేష్ బాబుకి జోడీగా హాలీవుడ్ బ్యూటీని హీరోయిన్ గా ఖరారు చేశారని, కీలక పాత్రల కోసం హాలీవుడ్ నటులని ఎంపిక చేసే పనిలో రాజమౌళి ఉన్నారని కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇక ఈ సినిమా కోసం రాజమౌళి ఏకంగా సూపర్ స్టార్ నుంచి ఐదేళ్ల సమయాన్ని తీసుకుంటున్నారంట. రెండు పార్ట్స్ కి కలిపి ఐదేళ్ల సమయం కేటాయించడానికి మహేష్ బాబు కూడా ఇప్పటికే ఒప్పుకున్నారని తెలుస్తోంది. బాహుబలి సిరీస్ కోసం ప్రభాస్ కూడా ఏకంగా ఐదేళ్ల సమయం కేటాయించారు. తరువాత ఆర్ఆర్ఆర్ మూవీ కోసం తారక్, రామ్ చరణ్ మూడేళ్ళ టైం జక్కన్నకి ఇచ్చారు. ఇప్పుడు మహేష్ బాబు పాన్ వరల్డ్ మూవీ కోసం ఐదేళ్ల సమయాన్ని రాజమౌళికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక మొదటి భాగం సినిమా 2026 లో లేదా 2027 లో రావచ్చు. ఇక మరో భాగం 2029 లో రిలీజ్ కావచ్చు. మొత్తంగా జక్కన్న కోసం 5 ఏళ్ళ టైమ్ ఇస్తున్న మహేష్ మరో సినిమా వచ్చేసరికి 2030 దాటే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.